# డప్పు నృత్యం

డప్పును తెలుగువారి మొట్టమొదటగా ఆవిర్భవించబడిన వాద్యాలలో ఒకటిగా చెప్పవచ్చు. గ్రామ పంచాయితీ వారు చేయు ముఖ్యమైన ప్రకటనలను ప్రజలకు తెలియచేయుటకు, వస్తువుల అమ్మకం గురించి గ్రామాలలో జరుగు ఆధ్యాత్మిక తదితర కార్యక్రమాలను గ్రామస్థులకు తెలియచేయుటకు ఊరేగింపులకు డప్పు ఉపయోగించుట సర్వసాధరణమైంది. నృత్యాలకు పెళ్లిళ్లకు, మరణించినపుడు డప్పువాడెదరు కానీ డప్పు కొట్టు (దెబ్బ)టలో తేడాలు ఉండును. డప్పును దున్నపోతు చర్మంతో తయారుచేస్తారు. కర్రసాముతో కూడిన డప్పు నృత్యానికి ఎంతో ఆదరణ ఇప్పటికీ ఉన్నది. డప్పు కళాకారులు తమ విద్యను గ్రామములోని నాలుగు రోడ్ల కూడలిలో ప్రదర్శిస్తారు.



ప్రతి డప్పు ప్రదర్శనను ప్రార్థనతో అందరు కళాకారులు వృత్తాకారంలో కదలుచూ మొదలుపెట్టెదరు. డప్పు నృత్యాలలో ముఖ్యమైనవి "కోలాటం" డప్పు. "కోలాటం" డప్పు నృత్యంలో జానపదగీతాలు పాడతారు. డప్పు వాయిస్తూ క్రింద ఉంచబడిన నాణాన్ని నోటితో తీయుట డప్పుపై ఉంచిన నాణెం డప్పు కొట్టుచూ ఆ శబ్దంతోతిరగబడునట్లు చేయుట వీరు చేయు ప్రత్యేక ప్రదర్శనలు.

డప్పు వాద్యం చాలా జానపద నృత్యాలలో ప్రక్క వాద్యాలుగా ఉపయోగించుటచేత డప్పు వాద్యం యొక్క ప్రాముఖ్యం పెరుగుతోంది. డప్పు కళాకారులకు ఆదరణ మరియు ఉపాధి లభిస్తోంది.